## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.24-07-2017.**

# బంగారం దోపిడీ కేసును చేదించిన విజయవాడ నగర పోలీసులు

## ఏడుగురు దోపిడీ దొంగలు అరెస్ట్ - రూ.1 కోటి విలువైన సుమారు 4.025 కిలోల బంగారం, ఒక రివాల్వర్, రెండు పిస్టళ్ళు, 17 రౌండ్లు, మూడు కత్తులు స్వాధీనం

నిత్యం రద్దీగా ఉండే గవర్నరుపేట రాజగోపాలారెడ్డి వీధిలో ఒక భవనం ఒకటవ అంతస్థులో శంఖర్ మన్నా అనే వ్యక్తికి చెందిన బంగారు నగల తయారీ ఖార్ఖానాలో ది.11.07.2017న రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో గుర్తు తెలియని సుమారు 8 మంది వ్యక్తులు ప్రవేశించి అందులో పనిచేస్తున్న కార్మికులను ఒకగదిలో నిర్భందించి, తుపాకులు, కత్తులతో బెదిరించి 5 కిలోల బంగారం మరియు రూ.2.5 లక్షల నగదు, షాపులో కార్మికుల వద్ద 3 సెల్‌ఫోన్లు దోపిడీ చేసి అక్కడి నుండి పారిపోయారు.

జరిగిన సంఘటనపై సమాచారం అందుకున్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు నగర పోలీసు అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేయడంతో పాటు గుంటూరు అర్బన్ మరియు రూరల్ పోలీసులకు, నల్గొండ, కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల పోలీస్ అధికారులకు సమాచారం అందించి వారిని అప్రమత్తం చేయడం జరిగింది. విజయవాడ నుండి బయటకు దారితీసే (హైదరాబాద్, ఏలూరు, గుంటూరు, నూజివీడు, మైలవరం) అన్ని రహదారుల్లో నగర పోలీసులతో గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. విజయవాడ పోలీసుల అప్రమత్తతో నేరస్తులు, తమకు సంభంధించిన పలు ఆధారాలను వదిలి పారిపోవడం జరిగింది.

నగరంలో సంచలనం కలిగించి, సవాల్‌గా మారిన ఈ దోపిడీ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు దోపిడీకి పాల్పడిన నేరస్థులను త్వరితగతిన పట్టుకుని ఈ కేసును చేధించేందుకు సిసిఎస్ మరియు లా & ఆర్డర్ పోలీసులతో బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ బృందాలను ఉత్తర్‌ప్రదేశ్, ముంబైయ్, తమిళనాడు, తిరుపతి, పాండిచ్చేరి, బెంగుళూరు తదితర ప్రాంతాలకు పంపడం జరిగింది. అలాగే గతంలో ఈ తరహా చోరీలకు పాల్పడిన పాత ముఠాల చరిత్ర గురించి ఆరా తీసి ఆ దిశగా మరియు సంఘటన జరిగిన ప్రదేశంలో క్లూస్ విభాగాల ద్వారా సేకరించిన వివరాల ద్వారా ఈ కేసును అన్ని కోణాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తులో పక్కా ప్రణాళికతో కారులో వచ్చిన దుండగులు ముందస్థు పథకంలో భాగంగా గోపాలరెడ్డి రోడ్డులో సంఘటనా జరిగిన ప్రదేశానికి కొద్ది దూరంలో కారును నిలిపారు. దోపిడీ పూర్తి కాగానే వెంటనే అక్కడి నుండి తప్పించుకునేందుకు డ్రైవింగ్ సీట్లో ఒక వ్యక్తిని సిద్దంగా ఏర్పాటు చేసి కారు స్టార్ట్ చేసి ఉంచారు. దోపిడీ అనంతరం బ్యాగుల్లో చోరీ సొత్తును సర్ధుకుని క్షణాల్లో అక్కడి నుండి పరుగులు తీసిన దుండగులు కారు ఎక్కి వేగంగా ప్రయాణించి వారధి మీదుగా గుంటూరు జిల్లాలోకి ప్రవేశించినట్లుగా గుర్తించడం జరిగింది.

ఈ నేపథ్యంలో గుంటూరు చేరుకున్న విజయవాడ దర్యాప్తు బృందాలు తనిఖీలు నిర్వహిస్తూ నిందితులు వదిలిపెట్టిన కారును (నెంబరు ఎంహెచ్ 03 బీసీ9810) గుర్తించి తనిఖీ చేయగా అందులో ఒక రివాల్వర్, మూడు రౌండ్‌లు, రెండు కత్తులు, రెండు సెల్‌ఫోన్‌లు లభ్యం కావడంతో కారును స్వాధీనం చేసుకోవడం జరిగింది. పోలీస్ కమీషనర్ గారికి రాబడిన సమాచారం మేరకు ముద్దాయిలు ముంబైయ్, ఉత్తర్‌ప్రదేశ్, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌కు చెందిన దోపిడీ దొంగల ముఠాలుగా అనుమానించి వివిధ పోలీసు బృందాలను ఆయా రాష్ట్రాలకు పంపి గాలింపు చర్యలు చేపట్టి ఈ కేసులో ఏడుగురు దోపిడీ దొంగల ముఠా సభ్యులను సమయస్ఫూర్తితో మరియు చాకచక్యంగా అరెస్ట్ చేసి, 4.025 కిలోల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకుని నిందితులను విజయవాడకు తీసుకురావడం జరిగింది.

*(మిగతా 2వ పేజీలో ...)*

**విచారణలో దొంగతనం జరిగిన శంకర్ మన్నా గోల్డ్ ఖార్ఖానాలో గతంలో పని చేసి మానేసిన తన్మయి అనే వ్యక్తిపై అనుమానంతో అతన్ని అదుపులోకి తీసుకుని విచారించడంతో ఈ కేసుకు సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. పశ్చిమబెంగాల్‌కు చెందిన తన్మయి అనే వ్యక్తి తన సమీప బంధువైన పశ్చిమబెంగాల్‌కు చెందిన దిలీప్ అనే వ్యక్తికి శంకర్ మన్నా గోల్డ్ ఖార్కానాలో పెద్ద మొత్తంలో బంగారం పని జరుగుతుంటుందని, ఎప్పుడు దొంగతనం చేసినా అధిక మొత్తంలో బంగారం దొరుకుతుందని ఎలాగైనా సమయం చూసుకుని బంగారాన్ని దొంగిలించి డబ్బు సంపాదించాలని తెలియజేశాడు. (దిలీప్ దోపిడీకి సంబంధించిన ప్రధాన భూమిక నిర్వహించడం జరిగింది. ఈ దోపిడీకి ముందు రాజమండ్రిలో ఒక బెంగాలి షాపులో దోపిడీ చేయగా ఆ కేసులో రాజమండ్రి పోలీసులు ఇతని కోసం గాలిస్తున్నారు)**

ఈ క్రమంలో దిలీప్ గతంలో ముంబైయ్‌లోని ఒక చైనీస్ రెస్టారెంట్‌లో పని చేస్తున్న సమయంలో పరిచయమైన పాత నేరస్థుడు అయిన ఒక వ్యక్తికి మరియు అతని స్నేహితుడైన సంతోష్ ఆధిత్య బన్స్‌రాజ్ సింగ్ అనే దోపిడీ ముఠా నాయకులకు ఈ విషయం తెలియజేయగా, వీరు ఉత్తర్‌ప్రదేశ్ చెందిన ముగ్గురు దోపిడీ దొంగలను, ముంబైయ్‌కు చెందిన నలుగురు దోపిడీ దొంగలు మరియు తన్మయి, దిలీప్‌లు మొత్తం విజయవాడలో కలుసుకుని దోపిడీ పథకం వేసుకుని అందులో భాగంగా 8 మంది వ్యక్తులు నేరుగా ది.11.7.17న రాత్రి సమయంలో ఖార్కానాపై దాడి చేసి, పని వారిని ఆయుధాలతో బెధిరించి నేరం చేయడం జరిగింది. నిందితుల్లో కొందరు వ్యక్తులు వివిధ కేసుల్లో ముంబైయ్‌లోని ఆర్డర్ జైల్లో శిక్ష అనుభవించే సమయంలో ఏర్పడిన పరిచయం నేపథ్యంలో వీరు ముఠాలుగా ఏర్పడ్డారు. నేరం చేసిన అనంతరం పోలీసు గస్తీ అధికంగా ఉండటం మరియు తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో దోపిడీకి పాల్పడిన నిందితులు అందరూ ముందస్థు పథకంలో భాగంగానే వేరువేరుగా విడిపోయి వేరువేరు మార్గాల్లో తిరిగి ముంబైయ్ చేరుకుని దొంగసొత్తును పంచుకునే నిమిత్తం అక్కడ కలుసుకున్నారు.

**ఈ కేసులో అరెస్ట్ చేసిన దోపిడీ దొంగల ముఠా సభ్యుల వివరాలు :**

(1) ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సంతోష్ ఆధిత్య భన్స్‌రాజ్ సింగ్ అలియాస్ జగుదు (43)
(2) ముంబైయ్‌కు చెందిన ధశరథ్ దగుడు దాకింగర్ అలియాస్ దత్త (46)
(3) తమిళనాడుకు చెందిన సురేష్ అయ్యకుట్టి తేవర్ (ప్రస్తుతం ముంబైయ్) (29)
(4) ముంబైయ్‌కు చెందిన ఖాజామొయిద్దీన్ ఖాన్ (24)
(5) ముంబైయ్‌కు చెందిన సంతోష్ రతన్ సింగ్ ఠాకూర్ అలియాస్ సంతోష్ నేపాల్ (36) లను **ముంబైయ్‌లో అరెస్ట్ చేయడం జరిగింది.**
(6) మన్నా ఖార్ఖానాలో గతంలో పనిచేసి మానేసిన పశ్చిమబెంగాల్‌కు చెందిన తన్మయి (27)
(7) పశ్చిమబెంగాల్‌కు చెందిన దిలీప్ (37) **పశ్చిమబెంగాల్‌లో అరెస్ట్ చేయడం జరిగింది.**

**మొత్తం ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు 4.025 కిలోల బంగారం, ఒక రివాల్వర్, రెండు పిస్టళ్ళు, 17 రౌండ్లు, మూడు కత్తులు, 5 సెల్‌ఫోన్‌లు, నేరానికి ఉపయోగించిన కారు స్వాధీనం చేసుకోవడం జరిగింది.**

అరెస్ట్ చేసిన నిందితులు అందరికి నేరచరిత్ర కలిగిన పాత నేరస్థులు కాగా పలు కేసుల్లో జైలుకు వెళ్ళడం జరిగింది. నిందితుల్లో సంతోష్ ఆధిత్య భన్స్‌రాజ్ సింగ్‌పై ఉత్తర్‌ప్రదేశ్‌లో 9 కేసులు, మహారాష్ట్రలో 2 కేసులు, అలాగే ఖాజా మొయిద్దీన్‌పై మహారాష్ట్రలో 1 కేసు, ధశరథ్ దగుడు దాకింగర్ అలియాస్ దత్తపై మహారాష్ట్రలో 15 కేసులు, సురేష్ అయ్యకుట్టి తేవర్‌పై మహారాష్ట్రలో 7 కేసులు, సంతోష్ రతన్ సింగ్ ఠాకూర్‌పై మహారాష్ట్రలో 9 కేసులు మరియు దిలీప్‌పై రాజమండ్రిలో ఒక దోపిడీ కేసు నమోదై ఉన్నాయి.

దోపిడీ సంఘటన గురించి మొట్టమొదటగా సమాచారం అందుకున్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు అప్పటి నుండి నిందితులను అరెస్ట్ చేసేంతవరకు వరకు ఆయన స్వీయ పర్యవేక్షణలో జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ రమణకుమార్ ఐపిఎస్ గారు, లా & ఆర్డర్ డిసిపి 2 శ్రీ కాంతిరాణ టాటా ఐపిఎస్ గారు మరియు సిసిఎస్ దర్యాప్తు అధికారులు, సిబ్బందిని నిరంతరం ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ కావలసిన అన్ని ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ సూచనలు, సలహాలు అందించండంతో పాటు ఇతర రాష్ట్రాల పోలీస్ అధికారులతో మాట్లాడటం ద్వారా నిందితుల గురించి సమాచారం సేకరించి ఈ కేసును ముందుకు నడిపించి పురోగతి సాధించడం జరిగింది.

-- xx --